# ఇన్లాండ్ లెటర్ కథలు

## ఎత్తుకు పై ఎత్తు

"ఆకలవుతోంది సుబ్బులూ"

"అయితే నేనేం చేయను"

అన్నం వడ్డించు"

"వంట చేయలేదు." "ఎందుకని?"

"ఇంట్లో సరుకులేమీ లేవు" విసుగ్గా అంది సుబ్బులు."

"అయితే నాకేంటి" అన్నాడు సాంబయ్య.

"నా కేమిటా! తమరు బజారుకెళ్ళి సరుకులు తెస్తే వండి పెడతా"

"ఇదిగో సుబ్బులూ!నీవు గతం మరిచి పోతు న్నావు. నేను పని చేశానుకో నీ అయిదో తనం పూడుతుంది జాగ్రత్త, చేయమంటావా పని" అంటూ కుర్చీలోంచి లేవబోతున్న సాంబయ్య నోటికి చేతులు అడ్డుపెట్టి, "అంత మాట అనకండి.మీరు పని చేయకుండా క్షేమంగా వుంటేనే కదా నా పసుపు కుంకుమలు నిలి చేది, ఇప్పుడే నేను బజారుకెళ్ళి ఏదో ఒక పని చేసి మీకు అన్నం వండి పెడతాను. కొంచెం సేపు ఓర్చుకోండి" అంటూ గబగబా వెళ్లింది సుబ్బులు. కొన్ని రోజులు గడిచాయి.

సుబ్బులుకి కుటుంబ భారం మరింత ఎక్కు వైంది. దానికి తోడు ఒంట్లో నలతగా వుంటోంది. అయితే సాంబయ్య మాత్రం ఖాళీగా కూర్చుని తినడం వల్ల లావెక్కి, దృఢంగా వున్నాడు.

ఒక రోజు వీధిలో సుబ్బులుకి గతంలో తనిం టికి వచ్చిన సాధువు కనిపించాడు. సుబ్బులు ఆ సాధువుతో తన గోడు అంతా వెళ్లబోసుకుంది. అంతా విన్న సాధువు "తప్పంతా నాదేనమ్మా! నన్ను క్షమించు" అన్నాడు. "ఏమిటి సామీ మీరు చేసిన తప్పు!" ఆశ్చర్యంగా అడిగింది సుబ్బులు." అవునమ్మా మీ ఆయన నాకు పది రూపాయలిచ్చి తనకు పని గండం ఉందని, పని చేస్తే చచ్చిపోతానని నీతో చెప్పమన్నాడు. నేను డబ్బుకు ఆశపడి నీతో అలా చెప్పాను. నన్ను క్షమించమ్మా!" అంటూ సాధువు



వెళ్లిపోయాడు.

భర్త మీద కోపంతో సుబ్బులు ఇంటికొచ్చి, భర్త నలతగా వుండటం చూసి డాక్టర్ని పిలు చుకు వచ్చింది. డాక్టరు సాంబయ్యని పరీక్షించి "సంవత్సరం నుంచి వూరికే కూర్చుని తినడం వల్ల వంట్లో కొవ్వు ఎక్కువైంది. ఇక నుంచి ఏ. మాత్రం పని చేయకున్నా రక్తనాళాలు పగిలి చచ్చిపోతావ్ జాగ్రత్త" అన్నాడు. అంతే. ఆ రోజు నుంచి సాంబయ్య రేయింబవళ్ళు కష్టపడ సాగాడు. భార్యను బయటికి కూడా రానివ్వడం లేదు. ఇదంతా గమనించిన సుబ్బులు తనలో తానే నవ్వుకుంది తన తెలివి తేటలకి. డాక్టరు చేసిన సహాయానికి మనసులోనే ధన్యవాదాలు తెలిపింది. సాధువు అసలు సంగతి చెప్పిన తరువాత, డాక్టరు వచ్చిన తరువాత డాక్టరు సహాయం కోరి ఆ రకంగా చెప్పించి నట్లు సాంబయ్యకు తెలియదు పాపం!

కల్లం సుందర రామిరెడ్డి, పెదకూరపాడు మండలం

—కల్లం సుందరరామిరెడ్డి,

పెదకూరపాడు మండలం.

---

## నిజం!

రాణి త్వర త్వరగా తయారవుతూనే గోడ గడియారం కేసి చూసింది. తొమ్మిది కావ స్తోంది. మరింత తొందర పడసాగిందామె. ప్రతి రాత్రీ ఇలా సినిమా వదిలే సమయానికి ముస్తాబై సిద్ధంగా వుం[illegible] ఆమెకు అల వాటే. కానీ, ఈ రోజు స్థితి వేరు.'సౌందర్య రాశి,' 'అందాల బొమ్మ' వంటి పదాలకందని అందం ఆమెది. ఆమె సింపుల్‌గా తయా రైనా చాలు. చూపు మరల్చుకోలేరు చూసిన వారు. ఈ రోజు మరీ ప్రత్యేకంగా అలం కరించుకొని చివరిసారిగా అద్దంలో మనసారా



చూసుకొంది. నిజం చెప్పాలంటే ఆమె అందం ఆమెకే అసూయగొలిపేలా వుంది. గదిలో ఎక్కడివక్కడ సరిచూసుకొని బయటకు వచ్చి విలాసంగా రోడ్డుమీద నడుస్తోంది. దారిలో...ఆ హొయ లొలికే నడకలకి ఒకటి రెండు ఏక్సి డెంట్లు అయ్యాయి. ఒండు మూడు సెంటర్లలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొత్తగా పెళ్ళయిన జంటల మధ్య నిప్పు రాజుకుంది. నిటుల కోసం వేచి ఉన్న కొందరు మూతులు ముడు చుకుంటే, మరి కొందరు మెటికలు విరిచారు. కొందరు గ్రంధసాంగులు నోటికొచ్చిన పాటలు పాడుకుంటూ పల్లగ్గానే ఆమె వెంట పడ్డారు. ఆమె ఇవేమీ పట్టించుకోలేదు. కనీసం తల తిప్పి కూడా చూడలేదు. అలానే ముందుకు కదిలింది.

అలా అలా ఊరి చివర బ్రిడ్జి వద్దకు చేరు కొంది. అక్కడ ఒంటరిగా కూర్చుని ఘోరున విలపించ సాగింది. ఆమె ఏడుపు చూసి (విని) అప్పటి వరకూ ఓపిగ్గా ఆమెను వెంబ డించిన వారు బిక్క చచ్చి వెనక్కు మళ్ళారు. అక్కడ ఆమె అలా ఆపకుండా ఎంత సేపు ఏడ్చిందో ఆమెకే తెలియదు.

తెల్లవారే సరికి బ్రిడ్జికింద ఏటిలో శవమై తేలింది. ఒక్కో గుండె ఒక్కో విధంగా స్పందించింది. ఒక్కో నోరు ఒక్కో విధంగా వ్యాఖ్యానించింది. ఒక్కో పేపరు ఒక్కో విధంగా ప్రచురించింది. రాణికి నెలలనీ, ఏదో వ్యాధి వచ్చిందనీ, నగల కోసం దొంగలెవరో ఆమెను చంపి వేశారనీ, జూదరులే రేప్ చేసి చంపి వేశారనీ, ఇలా... రకరకాల వదంతులు వారందాకా గుప్పుమని – చప్పన చల్లారాయి.

నిజానికి... కళ్ళు చెదిరే అందాన్ని సొంతం చేసుకొన్న రాణిని కామాంధులు కొన్నేళ్ళ క్రితమే ఎత్తుకొని వచ్చి వ్యభిచార గృహానికి అమ్మే శారని, ఈ విషయం వాళ్ళ వూరిలో తెలిసి ఆమె చెల్లెళ్ళకు పెళ్ళి సంబంధాలు రావటం లేదని ఆమె కన్న తండ్రే ఆమెను కలుసు కొని ఘోరున విలపిస్తే దిక్కుతోచని స్థితిలో తనకు తోచిన త్యాగం చేసిన అమాయకవు విధి వంచితురాలు 'రాణి' అని ఈ లోకాని ఏనాటికీ తెలిసే అవకాశం లేదు!

—ఐ.ఎం.రావు,పీర ఘట్ట